14. యెహోవా, **నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా** , నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక.

**కీర్తనలు 78**

35. దేవుడు తమకు ఆశ్రయదుర్గమనియు మహోన్నతుడైన దేవుడు తమకు విమోచకుడనియు వారు జ్ఞాపకము చేసికొనిరి.

**సామెతలు 23**

11. వారి విమోచకుడు బలవంతుడు ఆయన వారి పక్షమున నీతో వాజ్యమాడును.

**యెషయా 41**

14. పురుగువంటి యాకోబూ, స్వల్పజనమగు ఇశ్రాయేలూ, భయపడకుడి నేను నీకు సహాయము చేయుచున్నాను.

**యెషయా 43**

14. ఇశ్రాయేలు **పరిశుద్ధదేవుడును మీ విమోచకుడునైన** యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. – మీ నిమిత్తము నేను బబులోను పంపితిని నేను వారినందరిని పారిపోవునట్లు చేసెదెను వారికి అతిశయాస్పదములగు ఓడనతో కల్దీయులను పడవేసెదను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**యెషయా 44**

6. ఇశ్రాయేలీయుల రాజైన **యెహోవా వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా** ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటివాడను కడపటివాడను నేను తప్ప ఏ దేవుడను లేడు.

**యెషయా 44**

24. గర్భమునుండి నిన్ను నిర్మించిన నీ విమోచకుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను నేనొకడినే ఆకాశమును విశాలపరచినవాడను నేనే భూమిని పరచినవాడను

**యెషయా 47**

4. **సైన్యములకధిపతియగు ఇశ్రాయేలుయొక్క** పరిశుద్ధ దేవుడగు యెహోవా అని మా విమోచకునికి పేరు.

**యెషయా 48**

7. నా విమోచకుడు ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడునైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. – నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపంచుదును.

**యెషయా 49**

26. యెహోవానైన నేనే నీ రక్షకుడనియు యాకోబు **బలవంతుడు నీ విమోచకుడనియు** మనుష్యులందరు ఎరుగునట్లు నిన్ను బాధపరచువారికి తమ స్వమాంసము తినిపించెదను. క్రొత్త ద్రాక్షారసము చేత మత్తులైనట్టుగా తమ రక్తము చేత వారు మత్తులగుదురు.

**యెషయా 54**

5. నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు. సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు. ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుడు నీకు విమోచకుడు సర్వలోకమునకు దేవుడని ఆయనకు పేరు.

**యెషయా 54**

8. మహోద్రేకము కలిగి నిమిషమాత్రము నీకు విముఖుడనైతిని నిత్యమైన కృపతో నీకు వాత్సల్యము చూపుదును అని నీ **విమోచకుడగు** యెహోవా సెలవిచ్చుచున్నాడు.

**యెషయా 59**

20. సీయోనునొద్దకును యాకోబులో తిరుగుబాటు చేయుటమాని మళ్లుకొనిన వారియొద్దకును **విమోచకుడు** వచ్చును.

**యెషయా 60**

16. యెహోవానగు నేను నీ రక్షకుడనియు బహు పరాక్రమముగల యాకోబు దేవుడవగు **విమోచకుడనియు** నీకు తెలియబడునట్లు నీవు నీ జనముల పాలు కుడిచి రాజుల చంటి పాలు త్రాగెదవు.

**యెషయా 63**

16. మాకు తండ్రివి నీవే, అబ్రాహాము మమ్ము నెరుగకపోయెను ఇశ్రాయేలు మీమ్మును అంగీకరించకపోయినను యెహోవా, నీవే మాతండ్రివి అనాదికాలమునుండి మా **విమోచకుడని** నీకు పేరు గదా.

**యిర్మీయా 50**

34. వారి **విమోచకుడు** బలవంతుడు సైన్యములకధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు భూమికి విశ్రాంతి కలుగజేయుటకును బబులోను నివాసులను కలవరపరచుటకును ఆయన బాగుగా వాదించి వారి వ్యాజ్యెమును కడముట్టించును.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## 1. యేసుక్రీస్తు మన విమోచకుడు

### గలతీయులకు 4

4. అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను,

5. ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడియునవాడాయెను.

6. మరియు మీరు కుమారులైయున్నందున –నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను.

### తీతుకు 2

13. అనగా మహా దేవుడును యేసుక్రీస్తు మహిమయొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచు

14. ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి సత్క్రియలందు ఆశక్తి గల ప్రజలను పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసుకొనుటకు

### 1 రాజు

### కీర్తనలు 47

7. దేవుడు సర్వభూమికి రాజైయున్నాడు రమ్యముగా కీర్తనలు పాడుడి.

### కీర్తనలు 10

16. యెహోవా ప్రత్యక్షమాయెను, ఆయన తీర్పు తీర్చియున్నాడు. దుష్టులు తాము చేసికొనినిదానిలో చిక్కియున్నారు

## 1. యేసుక్రీస్తు ఒక రాజు

### 1 తిమోతి 6

14. మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షమగు వరకు నీవు నిష్కళంకముగాను అనింద్యముగాను ఈ ఆజ్ఞను గైకొనువలెనని నీకు ఆజ్ఞాపించుచున్నాను.

15. శ్రీమంతుడును అద్వితీయడనగు సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి **రాజులకు రాజును ప్రభువుకు** ప్రభువైనై యున్నాడు.

### లూకా 23

38. ఇతడు **యూదులకు రాజని** పైవిలాసముకూడ ఆయనకు పైగా వ్రాయబడెను.

### యోహాను 19

19. మరియు పిలాతు– **యూదులరాజైన నజరేయుడగు యేసు** అను పైవిలాసము వ్రాయించి సిలువమీద పెట్టించెను.

### యోహాను 12

13. ఖర్జూరపుమట్టలు పట్టుకొని ఆయనను ఎదుర్కొనబోయి జయము, **ప్రభువు పేరిట వచ్చుచున్న** ఇశ్రాయేలు రాజు స్తుతింపబడునుగాక అని కేకలు వేసిరి.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**2 పేతురు 1**

11. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. అలాగున **మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో** ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును.

**లూకా 19**

38. **ప్రభువు పేరిట వచ్చు రాజు స్తుతింపబడునుగాక** పరలోకమందు సమాధానమును సర్వోన్నతమైన స్థలములో మహిమయు ఉండుగాక అని తాము చూచిన అద్భుతములన్నిటిని గూర్చి మహా శబ్దముతో దేవునికి స్తోత్రము చేయసాగిరి.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**II. వాక్యలేఖనాలు**

## A దేవుని వాక్యం

**ప్రకటన 19**

13. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది.

**దేవుడు**

**అపోస్తులుల కార్యములు 7**

38. సీనాయి పర్వతముమీద తనతో మాట్లాడిన దేవదూతతోను మన పితరులతోను ఆరణ్యములోను సంఘమునందు ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే.

=¶\ ìÁÈ@, **NT : 3051, NT : 3052,** ఆజ్ఞ **logion**

**మత్తయి 10**

20. మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడువారు మీరు కాదు.

**యోహాను 3**

34. అందుకు యేసు– మీరు దైవజనులని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా?

**1 పేతురు 4**

11. ఒకడు భోదించినయెడల దైవోక్తులను బోధించినట్టు బోధింపలెను, ఒకడు ఊపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్.

## B దేవుడే ఊపిరి ఊదాడు

**2 తిమోతి 3**

13. అయితే దుష్టులను వంచకులను ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు.

^ ╞ ǿ **NT : 2315, NT : 4154** ప్రేరేపణ, దైవికఊపిరి. **theopneustos**

# బండమీద సంఘము

# దాని సిద్ధాంతం

**2 పేతురు 1**

21. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి.

**NT : 5342 phero** క్రియ, మోయు, భరించు,

**enegko** సహించు, కదులు, ఎత్తిపట్టు

### C ఒకే సత్యదేవుడు నివశించేవాడై ఉన్నాడు

**యోహాను 5**

39. లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

**ప్రకటన 1**

1. యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత? ఈ సంగతులు త్వరలో సంభవింపనైయున్నవి, ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను.

2. అతడు దేవుని వాక్యమును గూర్చియు యేసుక్రీస్తు సాక్ష్యమునుగూర్చియు తాను చూచినంత మట్టుకు సాక్ష్యమిచ్చెను.

**ప్రకటన 19**

10. అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు - వద్దుసుమీ. నేను నీతోను, యేసును గూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను, దేవునికే నమస్కారము చేయుము యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను.

**యోహాను 5**

39. లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

**కీర్తనలు 132**

12. యెహోవా సత్యప్రమాణము దావీదుతో చేసెను ఆయన మాట తప్పనివాడు.

**కీర్తనలు 19**

7. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును.

**1 కొరింధీయులకు**

5. క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయన యందు మీరు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైరి,

### D ఆత్మ ఒక్కటే నివశించే దేవుడు

**రోమా 10**

17. మరియు లేఖనము ఫరోతో ఈలాగు చెప్పెను-- నేను నీయందు నా బలము చూపుటకును, నా మము భూలోకమందంతట ప్రచురమగుటకును, అందు నిమిత్తమే నిన్ను నియమించితిని.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**ప్రకటన 21**

5. అప్పుడు సింహాసనాసీడైయున్న వాడు–ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నారని చెప్పెను, మరియు – ఈ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి. గనుక వ్రాయమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

## E ఆత్మీయ వివేచన

**1 కొరింధీయులకు 2**

12. దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము.
13. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము.

**హెబ్రీయులకు 4**

12. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయ యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.

**1 కొరింధీయులకు 2**

14. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములు అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి. అవి ఆత్మానుభవముచేయనే వివేచింపబడును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు.

**హెబ్రీయులకు 5**

13. మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్యవిషయములలో అనుభవము లేనివాడైయున్నాడు.
14. వయస్సు వచ్చిన వారు అభ్యాసము చేత మేలు కీడులను వివేచించుటకు సాధకముచేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు. గనుక బలమైన ఆహారము వారికే తగును.

## F ఆత్మయొక్క ఖడ్గము

**ఎఫెసీయులకు 6**

17.మరియ రక్షణయును శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి.

**ప్రకటన 2**

16. కావున మారుమనస్సు పొందుము, లేనియెడల నేను నీయొద్దకు త్వరగా వచ్చి నా నోటనుండి వచ్చు ఖడ్గము చేత వీరితో యుద్దముచేసెదను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## III. సృష్టి

### A దేవుడు సమస్తము సృష్టించెను

### 1. ఆకాశము భూమి

**ఆదికాండము 1**
1. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.

**యెషయా 45**
18. ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు, ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను.

### 2. మనుష్యజాతి

**ఆదికాండము 1**
27. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను, దేవుని స్వరూపమందు వాని సృజించెను, స్త్రీగాను పురుషునిగాను వారిని సృజించెను.

**ఆదికాండము 5**
1. ఆదాము వంశావళి గ్రంథము ఇదే. దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని పోలికెగా అతని చేసెను,

### 3. ఆరు రోజులలో

**నిర్గమాకాండము 20**
11. ఆరు దినములలో యెహోవా ఆకాశమును భూమియు సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను, అందుచేత యెహోవా విశ్రాంతిదినమును ఆశీర్వదించి దాని పరిశుద్ధపరచెను.

### 4. దృశ్యమైనవి, మరియు అదృశ్యమైనవి

**కొలస్సయులకు 1**
16. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను.

### 5. సాతాను

#### a. పాడుచేయువాడు

**యెషయా 54**
16. ఆలకించుము నిప్పులూది తన వృత్తికి తగినట్టుగా పనిముట్టు చేయు కమ్మరిని సృజించువాడను నేనే నాశనము చేయుటకై పాడుచేయువాని సృజించువాడను నేనే.

# బండమీద సంఘము

## దాని సిద్ధాంతం

### b అబద్ధములకు, నరహంతకులకు తండ్రి

### యోహాను 8

44. వారు నా బోధ విననేరకుండుటవలనేగదా? మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు, వానియందు సత్యమేమి లేదు, వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును, వాడు అబద్ధకుడును అబద్ధమునకు జనకుడైయున్నాడు.

### C.శోధకుడు

**మార్కు 1**

13. ఆయన సాతాను చేత శోదింపబడుచు అరణ్యములో నలుబది దినములు అడవిమృగములతో కూడా నుండెను. మరియు దేవదూతలు ఆయనకు పరిచర్య చేయుచుండిరి.

**కొరింధీయులకు 7**

5. ప్రార్ధనచేయుటకు మీకు సావకాశము కలుగునట్లు కొంతకాలము వరకు ఉభయుల సమ్మతి చోప్పుననే తప్ప, ఒకరినొకరు యడబాయకుడి, మీరు మనస్సు నిలుపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధించకుండునట్లు తరిగి కలుసుకొనుడి.

### d. పరమునుండి పడిపోయిన వాడు

**లూకా 10**

18. ఆయన–సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూసితిని.

**యెషయా 14**

12. తేజొ నక్షత్రమా, వేకువచుక్క, నీవెట్లు ఆకాశమునుండి పడితివి?

### e. సాతాను, దెయ్యము, ఘటసర్పము

### ప్రకటన 12

9. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల సర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి.

### f. నశించేవారికి గ్రుడ్డితనము కలుగచేయును

### 2 కొరిధీయులకు 4

1. కాబట్టి ఈ పరిచర్య పొందినందున కరుణించబడిన వారమై అధైర్యపడము.
2. అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుటవలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే దేవుని సముఖమందు మెప్పించుకొనచు, అవమారకరమైన రహస్య కార్యములను విసర్జించియున్నాము.
3. మా సువార్త మరుగుచేయబడిన యెడల నశించుచున్నవారి విషయములోనే మరుగుచేయబడియున్నది.
4. దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**మత్తయి 13**

18. విత్తువాని గూర్చిన ఉపమాన భావమువినుడి.

19.ఎవడైన రాజ్యమును గూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెతికొనిపోవును, త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే.

## g. కడుగబడినవారు

**1 పేతురు 5**

8. నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు.

## h. పరిశుద్ధపరచబడిన వారు

**యెషయా 54**

16. ఆలకించుము, నిప్పులూది తన వృతికి కగినట్టుగా పనిముట్టు చేయు కమ్మరిని సృజించువాడను నేనే నాశనము చేయుటకై పాడు చేయువాని సృజించువాడను నేనే

## i. క్రీస్తులో బద్రపరచబడిన వారు

**2 కొరింధీయులకు 11**

14. ఇది ఆశ్చర్యముకాదు సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనువాడు

## 6. చీకటి మరియ చెడు

**యెషయా 45**

7. నేను వెలుగును సృజించువాడను అంధకారమును కలుగజేయువాడను సమాధానకర్తను కీడును కలుగజేయువాడను నేనే యెహోవా అను నేనే వీటినన్నిటిని కలుగజేయువాడను.

## 7. అన్ని విషయాలు

**యోహాను 1**

1. ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను.
2. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను.
3. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.

**ఎఫెసీయులకు 3**

9. అరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రింది భాగములలో దిగెననియు అర్థమీచ్చుచున్నదిగాదా.

**కొలసీయులకు 1**

16. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వము అయనయందు సృజింపబడెను. సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**8. ఆయన సంతోషము కొరకు**

**ప్రకటన 4**

11. ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి, నీ చిత్తమునుబట్టి అవియుండెను, దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**IV. సృష్టి పతనం**

**A మనిషి**

**1 మనిషి ద్వారా పాపం లోకంలో ప్రవేశించింది**

**రోమా 5**

12. ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగునే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.

**2.చెడు హృదయం**

**యిర్మీయా 17**

9. హృదయము అన్నిటికంటె మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధికలది.

**3. తీర్పు**

**యోహాను 3**

17. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

18. ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు, విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పుతీర్చబడెను.

19. ఆ తీర్పు ఇదే, వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి.

**రోమా 5**

15. అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధమువలన అనేకులు చనిపోయిన యెడల మరి యొక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తు ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులకు విస్తరించెను.

16. మరియు పాపము చేసిన ఒకని వలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధమూలముగా వచ్చిలదై శిక్షావిధికి కారణమాయెను, కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను.

17. మరణము ఒకని అపరాధమువలన వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల కృపాబాహూళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తు ఒకని ద్వారానే యేలుదురు.

**ఎఫెసీయులకు 2**

1. మీ అపరాధములచేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను.
2. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, ఈ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిని.
3. వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి **NT : 109, aer NT : 5594, NT : 4151, pneuma NT : 5590,**

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**రోమా 3**

23. ఏ భేదమును లేదు, అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.

**4.అభిషేకించబడిన**

**యూదా 1**

4. ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమును దుర్వినియోగపరచుచు, మన అద్వితీయనాధుడును ప్రభువైన యేసుక్రీస్తును విసర్జించుచున్నారు. ఈ తీర్పుపొందుటకు వారు పూర్వమందే సూచించబడినవారు.

**2 కొరింథీయులకు** 5

4. ఇది తీసివేయవలెనని కాదు గాని మర్త్యమైనది జీవము చేత మ్రింగివేయబడునట్లు, ఆ నివాసమును దీనిపైని ధరించుకొన గోరుచున్నాము.

**రోమా 3**

10. ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా–
11. నీతిమంతుడును లేదు, ఒక్కడును లేదు గ్రహించువాడెవడును లేదు దేవుని వెదకువాడెవడును లేదు
12. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి.మేలుచేయువాడు లేదు, ఒక్కడైనను లేదు.
13. వారి గొంతుక తెరచిన సమాధి, తమ నాలుకతో మోసము చేయుదురు,
14. వారి నోటినిండ శపించుటయు పగయు ఉన్నవి.
15. రక్తము చిందించుటకు వారి పాదములు పరుగెత్తుచున్నవి.
16. నాశనమును కష్టమును వారి మార్గములలో ఉన్నవి.
17. శాంతి మార్గము వారెరుగరు.
18. వారి కన్నుల యెదుట దేవుని భయము లేదు.
19. ప్రతి నోరు మూయబడునట్లు, సర్వలోకము దేవుని శిక్షకు పాత్రమగునట్లును, ధర్మశాస్త్రము చెప్పుచున్నదని యెరుగుదుము.

**దేవుడు**

**రోమా 3**

23. ఏ భేదమును లేదు , అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.

24. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.

**B ప్రపంచములు**

**రోమా 8**

**22. సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదనపడుచున్నదని యెరుగుదుము**

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## A. రక్షణ

**నిర్గమకాండము 15**

2. యెహోవాయే నా బలము నా గానము ఆయన నాకు రక్షణయు ఆయెను. ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమ స్తుతించెదను.

**కీర్తనలు 37**

38. ఒకడైనను నిలువకుండ అపరాధులు నశించుదురు భక్తిహీనుల సంతతి నిర్మూలమగును.

39. యెహోవాయే నీతిమంతులకు రక్షణాధారము బాధ కలుగునప్పుడు ఆయనే వారికి ఆశ్రయ దుర్గము.

40. యెహోవా వారికి సహాయుడై వారిని రక్షించును వారు యెహోవా శరణుజొచ్చి యున్నారు. గనుక ఆయన భక్తిహీనుల చేతిలోనుండి వారిని విడిపించి రక్షించును.

**కీర్తనలు 62**

7. నా రక్షణకు నా మహిమకు దేవుడే ఆధారము. నా బలమైన ఆశ్రయదుర్గము నా యాశ్రయము దేవునియందే యున్నది.

**కీర్తనలు 119**

155. భక్తిహీనులు నీ కట్టడలను వెదుకుట లేదు గనుక రక్షణ వారికి దూరముగా నున్నది.

**యెషయా 12**

2. ఇదిగో నా రక్షకుడు కారణభూతుడగు దేవుడు, నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను. యెహోవా యెహోవాయే నాకు బలము ఆయనే నా కీర్తనకాస్పదము ఆయన నాకు రక్షణాధారమాయెను.

**యోహాను 2**

9. ఆ ద్రాక్షారసము ఎక్కడనుండి వచ్చెనో ఆ నీళ్లు ముంచి తీసికొనిపోయిన పరిచారకులకే తెలిసినదిగాని విందుప్రధానికి తెలియకపోయెను. గనుక ద్రాక్షారసమైన ఆ నీళ్లు రుచిచూచినప్పుడు ఆ విందు ప్రధాని పెండ్లి కుమారుని పిలిచి

## B. దేవుని వాక్యం

**ఎఫెసీయులకు 6**

17. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి.

**1 థెస్సలొనీకయులకు 5**

8. మనము పగటివారమైయున్నాము. గనుక మత్తులమై యుండక, విశ్వాస ప్రేమలను కవచము, రక్షణనిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందుము.

9. ఎందుకనగా మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణపొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రత పొలగుటకు నియమించలేదు.

10. మనము మేలుకొనియున్నను నిద్రపోవుచున్నను తనతో కూడ జీవించునిమిత్తము ఆయన మన కొరకు మృతిపొందెను.

## C దీర్ఘకాల శ్రమ

**2 పేతురు 3**

14. ప్రియులారా, వీటికొరకు మీరు కనిపెట్టువారు గనుక శాంతముగనవారై, ఆయన దృష్టికి నిష్కళంకులుగాను నిందారహితునుగాను కనబడునట్లు జాగ్రత్త పడుడి.

15. మరియు మన ప్రభువుయొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. అలాగు మన ప్రియ సహోదరుడైన పౌలుకూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు.

## D. దయ

**1 పేతురు 1**

3. మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక.

4. మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింపజేసెను.

**రోమా 8**

24. ఏలయనగా మనము నిరీక్షణ కలిగియున్నవారమై రక్షింపబడతిమి. నిరీక్షింపబడునది కనబడునప్పుడు, నిరీక్షణతో పనియుండదు, తాను చూచుచున్న దానికొరకు ఎవడు నిరీక్షించును.?

**తీతుకు 3**

5. మనము నీతిని అనుసరించి చేసిన క్రియనమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబధమైన స్నానము ద్వారాను, పరిశుధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.

## E. కృప

**ఎఫెసీయులకు 2**

8. మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే.

9. అది క్రియవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

**అపోస్తలుల కార్యములు 15**

11. ప్రభువైన యేసు కృపచేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా? అలాగే వారును రక్షణ పొందుదురు అనెను.

## F. విశ్వాసం

**1 పేతురు 1**

5. కడవరి కాలమందు బయలుపరచుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడును మీకొరకు, ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది.

6. ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరములుబట్టి నానావధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది.

7. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.

8. మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు,

9. ఇప్పుడు ఆయనను కన్నులారచూడకయే విశ్వసించుచు, చెప్పనశక్యమును మహిమాయుక్తమునైన సంతోషముగలవారై ఆనందించున్నారు.

10. మీకు కలుగు ఆ కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు

11. ఈ రక్షణనుగూర్చి పరిశీలించును, తనయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలనుగూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమనలుగూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు, ఆ ఆత్మ, యే కాలమును ఎట్టికాలమును సూచించుచున్ననో దానిని విచారించి పరిశోధించిరి.

## G. యేసుక్రీస్తు

**మత్తయి 1**

21. ఆమె యెక కుమారుని కనును, తల ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

**అపోస్తలుల కార్యములు 4**

12. ఈ నామముననే మనకు రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలెము అనెను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**అపోస్తలుల కార్యములు 2**

21. అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వారందరును రక్షణ పొందుదురు అని దేవుడు చెప్పుచున్నాడు.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## IV. పరిశుద్ధత

### A. దేవుని ఆత్మ ద్వారా

**1. ఏర్పరచబడిన**

**2 థెస్సలొనీకయులకు 2**

13. ప్రభువులను ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను, మీరు సత్యమును నమ్ముటవలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను. గనుక మేము మిమ్మును బట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాము.

**2. ముందుగా గుర్తెరిగిన**

**1 పేతురు 1**

2. దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి, ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి , అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను  దేశములయందు చెందిన వారిలో చేరిన యాత్రికులకు శభమని చెప్పి వ్రాయునది, మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక.

**3. క్రీస్తులో**

**1 కొరింథీయలకు 1**

30. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు.

### B దేవుని సత్యం ద్వారా

**యెహోను 17**

17. సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము, నీ వాక్యమే సత్యము.

### C. దేవుని వాక్యం ద్వారా

**ఎఫెసీయలకు 5**

26. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి

### D. యేసు మరణం వలన

**హెబ్రీయులకు 13**

12. కావున యేసుకూడ తన స్వరక్తముచేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపటశ్రమపొందెను.

### E సేవ మరియు ఒప్పందం కొరకు

**రోమా 15**

16. అర్పణ పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్తవిషయమై యాజక ధర్మము జరిగించుచు, దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి, అన్యజనులనిమిత్తము యేసుక్రీస్తు పరిచారకుడనైతిని. ఇది హేతువు చేసికొని మీకు జ్ఞాపకము చేయవలెనని యుండి యెక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా మీకు వ్రాయుచున్నాను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

### F పిలువ బడినవారి కొరకు

**1 కొరింథీయులకు 1**

2. కొరింథీలోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతిస్థలములో ప్రార్థించువారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.

### G కడుగబడిన నీతిమంతులుగా తీర్చబడిన వారి కొరకు

**1 కొరింథీయులకు 6**

11. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి.

### H ఆయనలో ఏకమై పరిశుద్ధపరచబడిన వారి కొరకు

**హెబ్రీయులకు 2**

11. పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధపరచబడువారికిని అందరికి ఒక్కటే

### I పిలువ బడిన, క్రీస్తులో దాచబడిన వారి కొరకు

**యూదా 1**

1. యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తునందు భద్రము చేయబడి పిలువబడినవారికి శుభమని చెప్పి వ్రాయునది.

### J యేసే పరిశుద్ధీకరణ

**1 కొరింథీయులకు 1**

30. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు.

### K దేవుని చేత ముందుగా గుర్తించబడిన

**1 పేతురు 1**

2. దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి, ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి , అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశములయందు చెందిన వారిలో చేరిన యాత్రికులకు శభమని చెప్పి వ్రాయునది, మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక.

### L శాశ్వతంగా

**హెబ్రీయులకు 10**

10. యేసుక్రీస్తుయొక్క శరీరము ఒక్క సారియే అర్పించబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.

# బండమీద సంఘము

# దాని సిద్ధాంతం

## VII పూర్వనిర్ణీతం

### A దివ్యదృష్టి

**రోమా 8**

29. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.
30. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించినో వారిని పిలిచెను, ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.

### B ఏర్పరచబడిన

**యెహాను 15**

16. మీరు నన్ను ఏర్పరచుకొనలేదు, మీరు నా పేరిట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించినట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును, నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని.

**రోమా 9**

16. కాగా పొందగోరువానివలననైను, ప్రయాసపడువానివలననైను కాదు గాని, కరుణించు దేవునివలననే అగును.

**నిర్గమాకాండము 33**

19. ఆయన– నా మంచితనమంతయు నీ యెదుట కనపరచెను, యెహోవా అను నామము నీ యెదుట ప్రకటించెదను. నేను కరుణించువాని కరుణించెదను, ఎవనియందు కనికరపడెదనో వానియందు కనికరపడెదననెను.

**ఎఫెసీయులకు 1**

4. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను
5.ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

**1 పేతురు 1**

2. దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి, ఆత్మ వలన పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి , అనగా పొంతు, గలతీయ, కప్పదోకియ, ఆసియ, బితునియ అను దేశములయందు చెందిన వారిలో చేరిన యాత్రికులకు శభమని చెప్పి వ్రాయునది, మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక.

**2 థెస్సలొనీకయులకు 2**

13. ప్రభువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరటవలన, మీరు సత్యమును నమ్ముట వలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను. గనుక మేము మిమ్మునుబట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాము.

**2 థెస్సలొనీకయులకు 2**

13. ప్రభువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరటవలన, మీరు సత్యమును నమ్ముట వలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను. గనుక మేము మిమ్మునుబట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప బద్ధులమైయున్నాము.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## C భూమి పునాదులు వేసినప్పటి నుండి

**ప్రకటన 17**

8. నీవు చూచిన ఆ మృగము ఉండెను. గాని యిప్పుడు లేదు, అయితే అది అగాధ జలములలోనుండి పైకి వచ్చుటకును నాశనమునకు పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో **జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు** ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగముండెను గాని యిప్పుడు లేదు అయితే ముందుకు వచ్చుచున్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు.

## B ఉద్దేశ పూర్వకంగా పాత్రలు చేసాడు

**రోమా 9**

21. ఒక ముద్దలోనుండియే యొక ఘటము ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు **మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా?**
22. అలాగు దేవుడు తన ఉగ్రతను అగపరచుటకును, తన ప్రభావమును చూపుటకును, ఇచ్ఛయించినవాడై, **నాశనమునకు సిద్ధపడి ఉగ్రతాపాత్రమైన ఘటములను** ఆయన బహు దీర్ఘశాంతముతో సహించిననేమి?
23. మరియు మహిమ పొందుటకు ఆయన ముందుగా

24. సిద్ధపరచిన కరుణాపాత్ర ఘటములయెడల, అనగా యూదులలోనుండి మాత్రము కాక, అన్యజనములలో నుండియు **ఆయన పిలిచిన మనయెడల,** తన మహిమైశ్వర్యము కనుపరచవలెననియున్న నేమి?

## E దేవుని చిత్తం ద్వారా (మనిషి చిత్తం కాదు)

**యోహాను 1**

12. తన్ను **ఎందరంగీకరించిరో** వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

13. వారు దేవునివలన **పుట్టినవారే గాని, రక్తమువలననైనను శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు.**

**ఎఫెసీయులకు 1**

9. ఆయన తన దయాసంకల్పముచొప్పున **తన చిత్తమునుగూర్చిన మర్మమును** మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగునటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను.
10. ఈ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను.
11. మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తికలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను **ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను.**
12. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు.

**రోమా 9**

17. మరియు **లేఖనము ఫరోతో** ఈలాగు చెప్పెను– నేను నీయందు నా బలము చూపుటకును, నా నామము భూలోకమందట ప్రచురమగుటకును, అందునిమిత్తమే **నిన్ను నియమించితిని.**
18. **కావున ఆయన ఎవనిని కనికరింప గోరునో వానిని కనికరించును, ఎవని కఠినపరచగోరునో వాని కఠిన పరచును.**

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## VIII విశ్వాసుల యొక్క రక్షణ
## A దేవుని చేతిలో

**యోహాను 10**

25. అందుకు యేసు - మీతో చెప్పితిని కాని మీరు నమ్మరు, నేను నా తండ్రి నామమందు చేయుచున్న క్రియలు నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.
26. అయితే మీరు నా గొఱ్ఱెలలో చేరినవారుకారు గనుక మీరు నమ్మరు.
27. నా గొఱ్ఱెలు నాస్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును.
28. నేను వాటికి **నిత్యజీవము** నిచ్చుచున్నాను గనుక **అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహరింపడు.**
29. వాటిని వాకిచ్చిన నా తండ్రి అందరికంటె గొప్పవాడు గనుక **నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు,**
30. నేనును తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను.

## B దేవుని ప్రేమలో

**రోమా 8**

35. **క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?** శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?
36. ఇందుగూర్చి వ్రాయబడినదేమనగా - నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము.
37. అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయమును పొందుచున్నాము.
38. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను

39.ఎత్తయినను లోతయినను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢీగా నమ్ముచున్నాను.

## C దేవుని ఆత్మతో

**రోమా 8**

**9. దేవుని ఆత్మ మీలో నివశించియున్న యెడల మీరు ఆత్మస్వభావముగలవారే గాని శరీర స్వభావముగలవారు కారు. ఎవడైన క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాడు.**

## D క్రీస్తులో

**2 కొరింథీయులకు 5**

17. కాగా **ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి,** పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను,

## E దేవుని నిత్యత్వ వాగ్ధానము

**తీతుకు 1**

**2.నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమగు సత్యవిషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును,**

**హెబ్రీయులకు 9**

15. ఈ హేతువుచేత మొదట నిభందన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడినవారు **నిత్యమైన స్వాస్థ్యమునుగూర్తిన వాగ్ధానమును** పొందు నిమిత్తము ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైయున్నాడు.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**1 యోహాను 2**

25. నిత్యజీవము అనుగ్రహింతుననునదియే ఆయన తానే మనకు చేసిన వాగ్దానము.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## IX సంఘము

### A సంఘ నిర్వచనము
సంఘము అనేది క్రొత్తగా వచ్చిన క్రొత్త నిబంధనలోనిది కాదు. మోషే ద్వారా సంఘము అరణ్యములో నడిపించబడినది అని లేఖనాలు తెలియజేస్తున్నాయి.

**అపొస్తలుల కార్యములు 7**

37. నావంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరులలో మీకు పుట్టించును. అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషే యితడే.

38. సీనాయి పర్వతముమీద తనతో మాటలాడిన దేవదూతతోను మన పితరులతోను **అరణ్యములోను సంఘమందు** ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే.

సంఘము, **NT :1577 ekklesia** పిలువబడిన, మతసంబంధమైన, సమూహం, యూదాసినగోకు, క్రైస్తవప్రజలు, భూమిమీద, పరలోకంలో ఉన్న పరిశుద్ధులు

మాటలు **NT : 3051 logion** దేవునిమాట,

### B బండమీద కనుగొనబడినది

**మత్తయి 16**

16. అందుకు సీమోను పేతురు – నీవు సజీవుడగు **దేవుని కుమారుడవైన క్రీస్తువని** చెప్పెను.

17. అందుకు యేసు – సీమోను బర్ యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే కాని నరులు నీకు బయలుపరచలేకదు.

18. మరియు నీవు పేతురువు, **ఈ బండమీద నా సంఘమును కట్టుదును,** పాతాళలోకద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను .

**అపొస్తలులకార్యములు 20**

28. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన **తన సంఘమును** కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

### C సంఘ క్షేమాభివృది

**1 కొరింధీయులకు 4**

17. ఇందు నిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీయొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా **ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును,** మీకు జ్ఞాపకము చేయును.

**1 కొరింధీయులకు 14**

12. మీరు అత్మ సంబంధమైన వరములు విషయమై ఆసక్తిగలవారు గనుక **సంఘమునకు క్షేమాభివృద్ధి** కలుగునిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## D సంఘపరిపాలన

### 1 సంఘములో పదవులు

**1 కొరింథీయులకు 12**

27. అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు
28. మరియు దేవుడు సంఘములో కొందరిని **అపోస్తులులుగాను,** కొందరిని **ప్రవక్తలుగాను**, పిమ్మట కొందరిని **బోధకులుగాను**, అటుపిమ్మట కొందరిని **అద్భుతములు చేయువారిగాను,** తరువాత కొందరిని **స్వస్థపరచు కృపావరములు గలవారిగాను, కొందరిని ఉపకారమును చేయువారినిగాను, కొందరిని నానాభాషలు మాటలాడువారినిగాను నియమించేను.**

### 2. అధికారుల యోగ్యతలు

#### a బిషప్‌లు

**1 తిమోతి 3**

1. ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించియెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడును మాట నమ్మదగినది.
2. అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును,
3. మితానుభవుడును, స్వబుద్ధిగలవాడును, మర్యాదస్థుడును, అతిథిప్రియుడును, బోధింపదగినవాడునైయుండి మద్యపానియ కొట్టువాడునుకాక, సాత్వికుడును, జగడమాడనివాడును, ధనాపేక్షలేనివాడునునై
4. సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను.
5. ఎవడైన తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును.
6. అతడు గర్వంధుడై అపవాది కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు
7. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందిన వాడైయుండవలెను.

#### b పాస్టర్లు

**1 తిమోతి 3**

8. అలాగుననే పరిచారకులుమాన్యులైయుండి,ద్విమనస్కులును,మిగులమద్యపానాసక్తులును,
9. దుర్లాభమునపేక్షించువారు నైయుండక.విశ్వాసమర్మమును పవిత్రమైన మనసాక్షితో గైకొనువారై యుండవలెను.
10. మరుయు వారు మొదట పరీక్షింపబడవలెను.తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును.
11. అటువలె పరిచర్యచేయు స్త్రీలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మీతానుభవముగలవారును, అన్ని విషయములలో నమ్మకమైనవారునై యుండవలెను.
12. పరిచారకులు ఏకపత్ని పురుషులును, తమ పిల్లలను తమ యింటివారిని బాగుగా ఏలువారునై యుండవలెను.
13. పరిచారకులైయుండి ఆ పనిని బాగుగా నెరవేర్చినవారు మంచి పదవిని సంపాధించుకొని క్రీస్తుయేసునందలి విశ్వాసమందు బహు ధైర్యము గలవారగుదురు.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## E పరిపాలించేవారు

### మత్తయి 18

16. అతడు వినని యెడల ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము.
17. అతడు వారి మాటయు వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము, **అతడు సంఘపు మాటయు విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము.**
18. **భూమిమీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును, భూమిమీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

## F దేవుని శరీరం రక్షించబడినది

### అపొస్తలుల కార్యములు 2

47. ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను

## G విమోచింపబడిన సంఘం.

### కీర్తనలు 74

2. **నీ స్వస్థ్య గోత్రమును నీవు పూర్వము సంపాదించుకొని విమోచించిన నీ సమాజమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుము. నీవు నివశించు సీయోను పర్వతమును జ్ఞాపకమునకు తెచ్చుకొనుము.**

### యెషయా 62.

2. పరిశుద్ధ ప్రజలనియు **యెహోవా విమోచించిన వారినియు** వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, ఆశింపతగినదానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.

## H విశ్వాసుల శరీరం

### అపొస్తలులకార్యములు 14

22. శిష్యుల మనస్సులను దృఢపరచి-విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించిన మనము దేవుని రాజ్యములో ప్రవేశింపలేననియు వారిని హెచ్చరించిరి.
23.**మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి ఉపవాసముండి, ప్రార్ధనచేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.**

### అపొస్తలులకార్యములు 16

5. **కనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను.**

### రోమా 16

5. ఆసియాలో క్రీస్తుకు ప్రధమఫలమైయున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.

### రోమా 12

5. అవయువములుండినను, ఈ అవయము లన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో **ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయువములమై యున్నాము.**

# బండమీద సంఘము

## I స్వయం ప్రతిపత్తి దాని సిద్ధాంతం

**ఎఫెసీయులకు 5**

23. తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు సమాధానమును విశ్వాసముతో కూడిన ప్రేమయును సహోదరులకు కలుగును గాక.

**కొలొస్సయులకు 1**

18. సంఘము అను **శరీరమునకు ఆయనే శిరస్సు,** ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను.

## J నూతన నిబంధన సంఘాలు

**1.** జనులు పెరిగిన కొలది సంఘాలు స్థిరపరచబడినవి

**అపొస్తలులకార్యములు 16**

5. గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను.

**2.** ప్రతి ఒక్కరిని సంఘం గుర్తించినది.

**రోమా 16**

16. పవిత్రమైన ముద్దు పెట్టుకొని యొకని కొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి.

**3.** సంఘములలో అభిషేకించేవారు

**1 కొరింధీయులకు 7**

17. ప్రభువు ప్రతివానికి ఏస్థితి నియమించెనో, దేవుడు ప్రతివానిని ఏస్థితియందు పిలిచెనో, ఆస్థితియందే నడుచుకొనవలెను, ఈ ప్రకారమే **సంఘములన్నిటిలో** నియమించుచున్నాను.

4. ప్రతిసంఘము దేవుని చేత ఆమోదించబడినది.

**1 కొరింధీయులకు 14**

33. అలాగే పరిశుద్ధుల సంఘము లన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాదు.

**5.** యింటునున్న సంఘాలు అంగీకరించబడినవి.

**1 కొరింధీయులకు 16**

19. **ఆసియాలోని సంఘములవారు** మీకు వందనములు చెప్పుచున్నారు. అకుల ప్రిస్కిల్ల అనువారును, **వారియింటున్న సంఘమును,** ప్రభువునందు మీకు అనేక వందనములు చెప్పుచున్నారు.

**6 .** సంఘలన్నిటిని గూర్చిన చింత

**2 కొరింధీయులకు 11**

28. ఇవియు గాక సంఘలన్నిటిని గూర్చిన చింతయు కలదు. ఈ భారము దినదినమును నాకు కలుగుచున్నది.

**7. దేవుని సంఘమును వెంబడించుట**

**1 థెస్సలొనీకయులకు 2**

14. మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మహిమను పొందవలెనని, అయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను.

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## 8. అన్ని సంఘములతో దేవుడు మాటలాడును

**ప్రకటన 2**

29. నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును, నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియను మరియెక్కువైనవని యెరుగుదును.

**ప్రకటన 22**

16. **సంఘములకోసము ఈ సంగతులనుగూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు** అను నేను నా దూతను పంపియున్నాను. నేను దావీదు వేరు చిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునైయున్నాను.

## 9. దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో

**అపొస్తలులకార్యములు 20**

28. దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును **దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో** ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

# బండమీద సంఘము

# దాని సిద్ధాంతం

**x విమోచన**

## A యేసే విమోచన

**1 కొరింథీయులకు 1**

30. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు.

## B నీతి మత్వం

**రోమా 3**

24. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.

## C క్షమించబడుట

**కొలొస్సయులకు 1**

14. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

## D శాపం నుండి విమోచన

**గలతీయులకు 3**

13. ఆతను గూర్చిన వాగ్ధానము విశ్వాసమువలన మనకు లభించినట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసుద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను.

## E భూమి నుండి విమోచన

**ప్రకటన 14**

3. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దలయెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములోనుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగువేలమందు తప్ప మరి ఎవడును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.

## F మనుష్యులలో నుండి విమోచన

**ప్రకటన 14**

4. వీరు స్త్రీ సాంగత్యమును అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారుయైయుండి, **గొఱ్ఱెపిల్ల** ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు, వీరు దేవుని కొరకును **గొఱ్ఱెపిల్ల కొరకును ప్రధమఫలముగా ఉండుటకై** మనుష్యులలో నుండి కొనబడినవారు.

## G యేసు మరణం వలన విమోచన

**ప్రకటన 5**

9. **ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్ధనలు ! ఆ పెద్దలు నీవు ఆ గ్రంధమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు** యోగ్యుడవు,

## H నిత్యత్వము

**హెబ్రీయులకు 9**

12. **మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించేను.**

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

## XI సయోధ్య

### A దేవుని సేవ

**2 కొరింధీయులకు 5**

18. సమస్తమును దేవునివలననైనవి, ఆయన మనలను క్రీస్తుద్వారా **తనతో సమాధానపరచుకొని,** ఆ సమాధానపరచు పరిచర్యను మీకు అనుగ్రహించెను.

### B దేవుని నిర్ణయం

### సయోధ్య, NT : 2644 katallasso NT : 2596 NT : 236 మార్పు, తేడా, సమాధానపర్చబడటం

**2 కొరింధీయులకు 5**

19. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు **లోకమును తనతో సమాధానపరచుకొనుచు,** ఆ సమాధానవాక్యమును మీకు అప్పగించెను.

### C దేవుని క్షమ

**హెబ్రీయులకు 2**

17. కావున ప్రజల పాపమునకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరము నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు.

**దానియేలు 9**

24. **తిరుబాటును మాన్పుటకును, పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయచిత్తము చేయుటకును, దర్శనమును, ప్రవచనమును ముద్రించుటకును, అతి పరిశుద్ధ స్థలమును అభిషేకించుటకును, నీ జనమునకును పరిశుద్ధ పట్టణముకును డెబ్బదివారములు విధింపబడెను.**

# బండమీద సంఘము

## XII సిద్ధాంతం దాని సిద్ధాంతం

### A రుజువు

**2 యోహాను 1**

9. **క్రీస్తుబోధ యందు నిలిచియుండక** దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు, ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు.
10. **ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు, శుభమని వానితో చెప్పను వద్దు.**
11. **శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును.**

### B లాభము

**2 తిమోతి 3**

16. **దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన** ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది.

### C పోషణ

**1 తిమోతి 4**

16. నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్తకలిగియుండుము, వీటిలో నిలకడగా ఉండుము. నీవిలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు.

### D ఏకాగ్రత

**1 తిమోతి 4**

13. **నేను వచ్చువరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును, జాగ్రత్తగా ఉండుము.**

### E శ్రమ

**1 తిమోతి 5**

17. బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను.

### F బోధ

**2 తిమోతి 4**

2. **వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము, సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుచు గద్దించుము బుద్ధి చెప్పుము.**

### G వెంటాడుట.

**తీతుకు 1**

9. **తాను హితబోదవిషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లును, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.**

# బండమీద సంఘము

## xIII ప్రేమ దాని సిద్ధాంతం

## A స్వచ్ఛమైన

### 1 యోహాను 4

8. ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు.

## B అవతరించెను

### 1 యోహాను 4

9. మనకు ఆయన ద్వారా జివంచునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీనివలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను.

## C నిజము

### 1 యోహాను 4

9. **మనకు ఆయన ద్వారా జివంచునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను.** దీనివలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను.

10. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను.

## D రుజువు

### 1 యోహాను 3

14. **మనము సహోదరులను ప్రేమించుచున్నాము. గనుక మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని. యెరుగుదుము. ప్రేమ లేనివాడు మరణమందు నిలిచియున్నాడు.**

## E ఐక్యపర్చబడటం

### 1 పేతురు 3

8. తుదకు మీరందరు ఏకమనస్కులై యొకని సుఖదు:ఖములయందు ఒకరు పాలుపడి, సహోదరప్రేమ గలవారును, కరుణాచిత్తులను, వినయమనస్కులై యుండిడి.

## F క్షేమాభివృద్ధి

### ఎఫెసీయులకు 4

16. ఆయన శిరస్సయియున్నాడు. ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడిన, తనలోనున్న ప్రతి అవయువమును తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.

క్షేమాభివృద్ధి, నిర్మాణశైలి, చిత్రాత్మకంగ, ఖచ్చితంగా, భవనం, **NT : 3619, NT : 3624, NT : 1430,**
దాదృత్వం, ప్రేమ, బహువచనం, ప్రేమవిందు, **agape**
అభివృద్ధి, ఇంటిని నిర్మించువాడు **NT : 3619,**

# బండమీద సంఘము
# దాని సిద్ధాంతం

**XIV ఆజ్ఞాపించెను**

## A బోధించు

**మత్తయి 24**

14. మరియు ఈ రాజ్యసువార్త సకల జనులకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. అటుతరువాత అంతము వచ్చును.

**రోమా 10**

14. వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?

## B చదువు

**2. తిమోతి 2**

15. దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేను, పనివానిగాను, సత్యవాక్యమును సరిగ
ఉపదేశించువానిగాను

**అపొస్తలులకార్యములు 28**

**31. ఏ ఆటకంములేక పూర్ణధైర్యముతో దేవుని రాజ్యమునుగూర్చి ప్రకటించుము, ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచు ఉండెను.**

**మత్తయి 28**

18. అయితే యేసు వారియొద్దకు వచ్చి-పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.

19. కాబట్టి మీరు వెళ్లి, **సమస్త జనులను శిష్యులనుగా చేయుడి,** తండ్రియొక్కయు కుమారునియొక్కయు
పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు.

**20.నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నామని వారితో చెప్పెను.**